# దేవుడెందుకు కనబడడు?

సూర్యావతిని యిరుగుపొరుగు అమ్మలక్కలు కాకిని పొడిచినట్టు పొడిచారు, తిట్టుతూనే, దూషిస్తూనే గేలిచేస్తూనే నిజమూ చెప్పారు రాబోయే ఆపదా సూచించారు.

వాడిని రావద్దని చెప్పండి సూరమ్మగారూ! యేదో కొద్ది పుపకారం చేశాడని అంత చనివిస్తున్నారే? మీరులేనప్పు డొస్తున్నాడు మాటుమణిగాక వస్తున్నాడు మంచి నిద్రవేళ వస్తున్నాడు అదేంమర్యాదా ఊడేరిన కూతుర్ని యింట్లోవదిలి, వనంతా దాసినెత్తినరుద్ది. నువ్వు యేదోమిష పెట్టి యెటోపుడా యించటం బాగాలేదు కూతురు అరిందాలాగా, అన్ని నిర్వహిస్తున్నానని సంబరపడుతూ నవ్వుతూ తిరుగుతున్నది. కనీసం బడన్నా మాన్పించు నీళ్లుమోస్తున్నది చాలదూ అన్నది శేషమ్మ ఆమెకు ముసుగు కూతురు హనుమావతి ఆమెకూముసుగే ఇనపెట్టితీస్తున్న దొంగల కడ్డువడ్డాడు ప్రాణాలు తీసుకుని డబ్బుదోచుకెళ్లారు ఆమెమీద దయచేత అత్తవారు రెండెకరాల పొలము చిన్నయిల్లూ యిచ్చి పంపారు.

శేషమ్మ చెల్లెలు సుబ్బమ్మ నిందలూ నీలాపనిందలూ పడటం యిష్టంలే సంఘంలోగౌరవం కోసం ముసుగు అంగీకరించింది, ఆమెమొగుడు నక్సలుప్ప దాక్కునే చోట్లుచెప్పాడని హతుడైనాడు ఒక్కపొద్దు, ఏకాదశీవ్రతం. పరవడిదినాలని కృష్ణాస్నానం గంగాస్నానం చేస్తుంది డబ్బు మొగుడిడే మొగుడికి సద్గతులు కలుగుతాయని దాన ధర్మాలుచేస్తుంది. పాలుపోసేగౌరమ్మ పాలల్లో మరీ నీళ్లు కలువు తున్నదని, సూర్యావతి యాగీ చేసింది.

ఒక్కోగేదె తీరంతే సూరమ్మా నోరు బారేసుకుంటా వెండుకూ. నేను నీళ్ళెకలపటంలేదసలు నీకనుమానంగా ఉంటే నువే మాయింటికిరా నీయెదుటే పాలుతీస్తా గెదెకి తోడుచాలుంటాయేమో అన్ని నీళ్లు కలుపుతానా! రంకులూ, దొంగతనాలూ మా యింటా వంటా లేవు నీదే దొంగబుద్ధి నీవు పూరికెల్తా వుంటావు ఆడు దొంగలాగా వస్తాడు తిరిగే కలూ తిట్టే నోరూ నీది అడినేమనలేక నీక్కావాల్సిందందటంలేదని కూతుర్ని తిడుతూవుంటావ ప్రపంచానికి తెలియదా. గేదెను కొనుక్కో గొడ్డుకు గొడ్డుచాకిరీ అని తెలిసివస్తుంది నేనే అమ్ముతా గేదెని ఆగొడ్డుచాకిరీ కూతురుమీద వదుల్తావేమో అని దెప్పిచేతులు తిప్పి వెళ్ళిపోయింది గౌరమ్మ.

అక్కడేనిలబడి కళ్లు తుడుచుకుంటున్న సూర్యావతిని, శేషమ్మ రెక్కపట్టుకుని లోపలికి తీసికెళ్ళింది అమెకు గ్లాసెడు పాలు కాచకముందు కావాలిట అభిషేకానికి కావాలిట చిన్నగిన్నెడు నేయి కావాలిట ఉగ్గుగిన్నెడు పెరుగుకావాలిట పంచామృతం తయారు చేసేందుకు తేనె కావాలిట.

వంటికి బురదవున్న పందిమీద రాయివిసిరితే, బురద చింది నీమీదేపడుతుంది తెలిసీ దానితో తగుపెట్టుకున్నావే సూరమ్మా దాని సంతెవరికి తెలియదూ బీకతీగలాగా మిలమిల మెరిసేనగలూ తలకువాసననూనెరాచినున్న గాదువ్వి ముచ్చట పడేస్తుంది చీరమీదచీర కొత్తదికడుతుంది అవన్నీ చిక్కని పాలు పోస్తేనే వచ్చాయా? అని సానుభూతి చూపుతూ? సూర్యావతి పక్షం మాట్లాడి తనక్కావాల్సినవి పట్టుకెళ్ళింది శేషమ్మ.

మరొకపొరుగుగామె పొద్దెక్కివచ్చింది పప్పురుబ్బుకోవాలిట రుబ్బుకుంటున్నంతసేపూ ప్రశ్నలేస్తూనేవున్నది. జవాబులు రాబడుతూనే వున్నది రాజమ్మ కొంతసేపు క్రాసెగ్జామినేషన్ లాగా, నడిచింది భాష కోర్టువ్యవహారంలోని పదాలు వాడింది కొంతసేపు ఫిలసాఫికల్‌గా, మరికొంతసేపు సూర్యావతి తెలివితక్కువ తెలిసేట్టు వాగింది తప్పు సూర్యావతి దేనని తేల్చింది.

నాదే నారాజూ! వాళ్ళవాళ్ళకు తెలియదంటావా? తెసిసే వాడిని, మందలించిగానీ, అడ్డగించిగానీ ఆపేయక స్వేచ్ఛనిచ్చారు జాతికి కంటోవుంటుంది విషం నాకూతురు బుద్ధిమంతురాలూ పనిమంతురాలూ తెలివిగలదని అసూయ నాకూతురికి మెల్లకన్ను లేదు. కుంటికాలూలేదు వాడికి తెలియదూ అలా రాగూడదనీ దొంగలాగా రావటం మెందుకూ దొరలాగానే రావచ్చుగా దొడ్డి దోవనెందుకూ వీధివాకిలినే రావచ్చుగా నా కూతురే యెందుకు కంటబడిందీ నిదానంగా అన్నది సూరమ్మ,

నువ్వసలు వూళ్ళవెంబడెందుకు తిరుగుతావూ? ఇల్లుకని పెట్టుకునుండలేవూ? నీకేదోలాభమున్నదా తిప్పటలో అలా అంటూ పప్పుమెదిగిందని ఉప్పువేసి రుబ్బసాగింది. పొత్రం రోటికి తాకిచప్పుడౌతున్నది.

పట్టుబడినట్టుచూసింది సూర్యావతి కానీ ఎలిబీచూపింది పెద్దకూతురుకి నెలలు, కాని స్రావం జరుగుతూ నొప్పులాగిపోతున్నాయని వైరిస్తే వెళ్లాను పట్నంతీసికెళ్తారామ్మా అంటే ఆకూతురేమో చిన్న పిల్లలు యెలావదిలిరాను ఇక్కడే అవు

తుందిలే అన్నది. అల్లుడేమో డబ్బు చేతబెట్టి వెళ్ళిపురుడు పోసుకురా అనడు మహాలోభి,

ఈమాటలకేంలే, నువ్వు కూతుర్ని తెచ్చెస్తే అల్లుడేం చేయగలడు నువ్వూలోభించావెమో ఇక్కడేదో మునిగిపోన్నట్టు విల విలలాడి వచ్చేశావు అని మూతి యిటా అటూ తిప్పిందిరాజు

పిల్లలకు పరీక్షలూ వచ్చి పోయేచారూ అన్నీ సుంది నెత్తిన రుద్ది, అక్కడే వుండి పోవటమెట్లా సాకారం చెప్పినట్టు గాదు. అని విసుక్కున్నది సూర్యావతి,

పోనీ సుందిని తీసికెళ్తే సరిపోలా వయసొచ్చిన పిల్లగదూ అదీ కొంత మేలయేదే నీచాతుర్యం తిప్పటా బాగాలేవు అని పిండితోడి గిన్నెలో కెక్కించి, రోలుకడక్కుండానే వెళ్ళి పోయింది రాజు,

రాత్రి పదిగంటలవెళా సూర్యావతి ఫ్రెండ్ భద్రావతి లాంతరుతో వచ్చి తలుపు తట్టింది సూర్యావతి తలుపు తీసి లోప లికి రానిచ్చింది భద్రావతి వెంట మనుమడు మనుమరాలూ లోపలికివచ్చారు భద్రావతికి యెనభై యెళ్లు నిలబడే అన్నది

రేపు మా అయన యేడూరి పెట్టుకోవాలి సూర్యా ఈ మనమరాలి పెళ్లి నిశ్చయమై, తాంబూలాలుగూడా పుచ్చీసు కున్నాం ఈ శుభకార్యం ముందు యింట్లో యేడూరి పెట్టాలట. నీవు ఒకగది ఖాళీచేసి యిస్తే, రేపూ యెల్లుండీ అవలెల్లుండీ యేడూరి జరిపి వెళ్ళిపోతాము మీఆబ్బాయి రఘునిన్నడిగి రమ్మన్నాడు నీఫ్రెండు సూర్యావతమ్మ యెప్పుడూ వూళ్లో

వుండమ యింటికట్టునా వుండదు పిల్లలను వోవేపు సద్దుకోమని ఓగది ఖాళీచేసి వుంచమని అడిగిరా యేదైనా యిద్దాంలే అన్నాడు మా అబ్బాయి అన్నది,

నేను రేపు వూరికి వెళ్లేమాటేమో నిజమేగాని గదిఖాళీలేదు నా కూతురుకి ఒంట్లో బాగాలేదు రమ్మని ఫోన్ చేశాడల్లుడు, యేడూరి జరుపుకోమని యిల్లుస్తే వాకూ అశుభమేగా శంకరుని సత్రమువ్నది సత్రం గుమాస్తా తెలిసినవాడే అందులో ఓగదివ్వమని చెప్పిపోతాలే లేకపోతే యిప్పుడేనాతోగా నీయెద టనే అడిగి యిప్పిస్తా అన్నది దర్పంగా.

పెళ్లి నిశ్చయమైన మనమరాల్ని వెంటబెట్టుకుని సత్రాలవెంబడి తిరగనా? నువేమాటాడి రేపు సుందిచేత కబు రంపు అని నోటిమీద చెయ్యివేడుకుని, అన్నట్టూ. సులది నీళ్లోసుకున్నదని లోకులు అంటున్నారేం? అహం తెలియకడి గాలేः నువ్వు లేనప్పుడు నీదాయాది మేనల్లుడు వచ్చిపోతూ వుండేవాడంటున్నారు వరీక్షరాయదు అన్నది వెళ్ళిపోతూ,

రాస్తుంది అన్నది సూర్యావతి.

సూర్యావతి కూతురు జబ్బుముదిరి కాన్పు సజావుగా కానేలేదు. పిల్లలను వదలి వెళ్ళిపోయింది పెద్దా పరేషన్‌కి తట్టుకోలేక పోయిందన్నారు.

సూర్యావతి పెద్దగా శోకించింది. చిలవలూ పలవలూ అల్లి కూతురుబతుకు తెల్లారిందనీ దేముడు తన కన్యాయం చేశా డనీ, మొక్కిన మొక్కులన్నీ వ్యర్థమైనాయనీ దూషించింది,

అల్లుడు గోవిందయ్యతానూ రోదిస్తూ అన్నాడు.

పిల్లలపరీక్షలై నై అత్తగారూ నాకు బదిలీ అయింది ఇల్లు ఖాళీ చేయమని యింటాయన వత్తిడి తెచ్చాడు. ఇంటికేపోయి కర్మలన్నీ యధావిధిగా చేయిద్దాం ఇక్కడ బాగా తెలిసిన బ్రాహ్మలు లేరు పక్కవూళ్లకి ధనార్జన కోసం వెళ్ళారు అని ప్రియాణం నిబద్ధిచేసి సామాను ప్యాక్‌చేయించాడు.

కర్మలు జరుగుతున్నాన్నాళ్లూ సుంది బాగా సాయ పడింది ఆపదలో తొంగి చూడటానిక్కూడా రాలేదు దాయాది మేనల్లుడు శలవుపెట్టివచ్చిన అల్లుడే యేడుస్తు కర్మలు చేస్తూ అన్నీ మానేజ్ చేశాడు.

సుందికి నెప్పులు రాగానే అత్తా అల్లుడూ భయపడిబండి తెచ్చి సుందినితీసికెళ్ళి హాస్పిటల్లో చేర్పించారు,

సూపరిండేండెం డాక్టరమ్మ మోజెస్ నవ్వింది,

మీరుతప్పు లెక్క వేశారేమో అమ్మా! మీ అమ్మాయికి తొమ్మిదినెలలు నిండినై యేం భయంలేదు అమ్మాయి ఆరోగ్యం గావున్నది. లేతవయసు నార్మల్ డెలివరీ అవుతుంది బాగా పనిచేసిచురుగ్గా తిరిగిందిగదు మీయిద్దరూ పొండి అనితోలేసింది

యెవరూ సింపతీ చూపతని సూర్యావతికి కోపమొచ్చి తిట్టుతూ యెడిచింది అంతేగాక దాయాది మేనల్లుడు తను వూహించినదాని కంటె ముందే సిగ్గూ లజ్జా బిడియం వదిలే శాడని తేల్చింది,

సూర్యావతి గుడికి వెళ్ళేప్పటికి గుంపు కనిపించింది పూజారి పిచ్చయ్య వెల వెలబోతున్నాడు. యేడుస్తున్నాడు

నెత్తికొట్టుకుంటున్నాడు జుట్టుపీక్కుంటున్నాడు గుండెనీరయేట్టు చెపుతున్నాడు సూర్యావతిని చూడగానే పెద్దగా అరవసాగాడు,

దేనికొచ్చావు సూరమ్మా! దేవుడిని తిట్టటానికి వచ్చావా? నువ్వువస్తావని తెలుసేమో, దేముడు కంటబడకుండా మాయమైనాడు. వేసినతాళాలు వేసినట్టేవున్నాయి గుడి తలుపులు మూసేతాళం వేసేవెళ్లాను రాత్రి యెట్లా జొరబడ్డారో పంచలోహాలతో చేసిన ఉత్సవ విగ్రహాలు యెత్తుకపోయారు యెవరు సాయపడ్డారో తెలియదు శివలింగం పావనవట్టం పెల్లగించలేవదిలేశారు లింగమే పెల్లగించి తిసికెళ్ళి ఉత్సవవిగ్రహాలే వదిలేస్తే నన్ను రక్షించిన వారయేవారు ఇప్పుడేది దారి?

తప్పులన్నీ నీ పైనా చివరదుష్ఫలితం చూడలేక తననే తిట్టటానికి వస్తానని కనపడకుండా మాయమైనాడు నాకుకలలో కన్పించి. యెన్ని రూపాలలో వచ్చి బుద్ధిచెప్పాను జాగర్తగా మసులుకున్నదా తన స్వలాభం చూసుకున్నది అదెవరికీ తెలియదు నాకు తెలుసు పిచ్చయ్యా! ఈసూర్యావతి చివరికి నన్ను తిట్టేలావున్నదే అనిపోతున్నాను దాని యిక్కట్లకి నేను గాదు కారణం తన కష్టాలకు తనే కారణం అన్నాడు సూరమ్మా అది కలలే అనుకున్నా తెల్లారిగుడికి వచ్చి స్వామిని పూజిద్దామని తలుపులుతీస్తేలేడు కనపడదు యెవరిని దూషించాలని వచ్చావో వాడు మయమైనాడు రాయిమిగిలింది నన్ను పట్టుకు శిక్షవేస్తారు అని జంధ్యం తెంపి ధోవతీ చింపుకోసాగాడు చుట్టూవున్నవారు పిచ్చయ్య పిచ్చివాడైనాడని మోసుకెళ్లారు,

సూర్యావతినోరు వెళ్ళబెట్టింది కళ్లుచీకట్లుకమ్మి లింగమూ కానరాలేదు,